సూర్య
నేటి దినపత్రిక
17వ వార్షికోత్సవం
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,10 జనవరి 2024


# IBPS RRB - XII ప్రొబెషనరీ ఆఫీసర్స్ & క్లర్క్స్ పరీక్షలో పరీక్షలో 16 మంది ఆదిత్య విద్యార్థుల జయకేతనం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** IBPS RRB - XII పి.ఓ & క్లర్క్స్ (ప్రొబేషనరీ ఆఫీసర్స్ & క్లర్క్స్) ఎంపికకు నిర్వహించిన ఫైనల్ పరీక్షలో ఆదిత్య పోటీపరీక్షల శిక్షణా సంస్థలో కోచింగ్ తీసుకొన్న 16 మంది అభ్యర్థులు విజయం సాధించారని డైరెక్టర్ డి.ఎన్.గణేష్ తెలియపరిచారు. బ్యాంక్ ఉద్యోగాలకున్న అత్యధిక పోటీని అధిగమించి విజయం సాధించేలా అభ్యర్థులను తీర్చిదిద్దిన అధ్యాపకవర్గాన్ని, విజేతలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందించారు. ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ఎంపికై ఉద్యోగంలో ప్రవేశించినవారు అత్యున్నత స్థానాలైన డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ల స్థాయికి ఎదిగే అవకాశాలున్నాయని, విజేతలైన అభ్యర్థులు ఉన్నతస్థాయిని పొందాలని, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి ఆకాంక్షించారు.

## బావన్నారాయణుడి సాక్షిగా సర్పవరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తా - కన్నబాబు





**- సర్పవరంలో రూ.2 కోట్ల 25 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు**
**- గజమాలతో ఘనంగా సత్కరించి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికిన వైసీపీ లీడర్ పుల్ల చందు**
**- సీఎం జగన్ పాదయాత్రకు ఐదు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా అంబేద్కర్ నగర్‌లో కేక్ కటింగ్**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామంలో మంగళవారం సుమారు రూ.2 కోట్ల 25 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పనులు (రూ.26 లక్షల రూపాయలతో అంబెద్కర్ భవనం నిర్మాణం, రూ.40 లక్షల రూపాయలతో గ్రామసచివాలయం-3 భవనం నిర్మాణం, రూ.20.80 లక్షల రూపాయలతో వై.ఎస్.అర్. హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణం, రూ.138.18 లక్షల రూపాయలతో రెండు వాటర్ ట్యాంకులు నిర్మాణం) ప్రారంభోత్సవం కార్యక్రమం మరియు సుమారు రూ.75 లక్షల ప్రభుత్వ నిధులతో మంచినీళ్ల సదుపాయం కోసం (రూ.57.30 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకు నిర్మాణం, రూ.17.20 లక్షల రూపాయలతో ఇంటింటికి కుళాయి కనెక్షన్ కోసం పైప్ లైన్ నిర్మాణం) కోసం శంఖుస్థాపన కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి, వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. సర్పవరం వైసీపీ లీడర్ పుల్లచందు ఆధ్వర్యంలో కన్నబాబుకు గజమాలతో ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అంబేద్కర్ నగర్‌లో ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర చేసి నేటికి ఐదు



సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంబేద్కర్‌కి ఘన నివాళు లర్పించి జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేసి కేక్ కట్ చేసి కన్నబాబు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ బావన్నారాయణుడి సాక్షిగా సర్పవరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, వైసీపీ జెండా రెపరెపలాడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, సర్పంచ్ శీలం చిన్న, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్, వైసిపి నాయకులు పుల్ల కోటేశ్వరరావు, భావనారాయణ ఆలయ కమిటీ చైర్మన్ పుల్ల నారాయణరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరు బాబు, ఎంపీటీసీలు గుత్తుల శ్రీను, సారా రాజేష్, వార్డు మెంబర్ పుల్ల చక్రధర్, జిల్లా ఎస్సీ సెల్ విద్యార్థి విభాగం నాయకుడు పూసలపాటి అనిల్, పంచాయతీ కార్యదర్శి ఆర్.వి.టి. సత్యనారాయణ, విఆర్ఓ పుల్ల శ్రీను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆదిత్య పాఠశాలలో ఘనంగా 'సంక్రాంతి సౌరభాలు'





కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక జగన్నాథపురం, ఆదిత్య పాఠశాలలో సంక్రాంతి సౌరభాలు మంగళవారం ఘనంగా జరిగాయి. సౌరభాలలో భాగంగా భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, పిల్లల కోలాటం, ఫిల్మ్ మస్తీ మొదలైన ఎన్నో కార్యక్రమాలు తొక్కుడు బిళ్ళ, నేలబండ మొదలైన సాంప్రదాయ ఆటలు బజ్ వైర్ మొదలైన సృజనాత్మక ఆటలు అటు తల్లిదండ్రులను, ఇటు విద్యార్థులను ఎంతగానో అలరించాయి. అలాగే పదహారణాల తెలుగు అమ్మాయి లో స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొని అలరించారు. తల్లిదండ్రులు సౌరభాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదిత్య ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని.సంస్కృతి సాంప్రదాయాలను మా పిల్లలకు అందిస్తూ వారిని ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నందుకు ఆదిత్య కు ఎప్పుడు ఋణపడి ఉంటామని తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరి లక్ష్మీరాజ్యం విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ శృతిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సమాజానికి విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయలను, ఆధ్యాత్మికతను అందించటం ఎంతో అవసరమని, వాటిని అందించటంలో ఆదిత్య ఎప్పుడూ వెనకడుగు వేయదని తెలియజేసారు. ప్రధానోపాధ్యాయిని సుప్రజారాణి సంక్రాంతి సౌరభాలను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశం వేదాలకు పుట్టినిల్లు అని, ఆధ్యాత్మికత నిండిన దేశమని, అంతేకాక వ్యవసాయ ప్రధాన




దేశమని, భారత దేశమునకు పల్లెటూళ్ళు పట్టు కొమ్మలవంటివని చెప్పి, సంక్రాంతి ముఖ్యంగా వ్యవసాయ ప్రాధాన్యతతో కూడి రైతులు జరుపుకునే పండుగ అని తెలియచేసారు. ఇప్పుడు మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ దేశాలు కూడా అనుసరిస్తున్నాయని, అలాంటి సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు అందించి భవిష్యత్ తరాలను పటిష్టం చేయాలనేది మా ఉద్దేశ్యమని, దానికోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని తెలిపి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

### తుని రా కదలిరా సభకు 10వేల మందితో పయనం

**- టీడీపీ నేతలు ఆనందరావు, శ్రీనివాస్ వెల్లడి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దుర్మార్గ పాలన అంతం చేసేందుకు తునిలో బుధవారం రా కదలిరా అనే నినాదంతో భారీ ఎత్తున బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, దీనికి కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధి నుంచి సుమారు పదివేల మంది వెళ్తున్నట్లు అమలాపురం మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం కాకినాడ జగన్నాధపురంలోని మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) స్వగృహంలో ఈ విషయంపై విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ కాకినాడ సిటీ నుంచి పదివేల మంది వెళ్తున్నామని, ఇది జిల్లాలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని దీనికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు హాజరవుతారన్నారు. దుర్మార్గమైన జగన్ పాలన అంతమొందించి జనరంజకమైన టీడీపీ-జనసేన పాలనకు మార్గదర్శకం చేస్తామని చెప్పారు. అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ 39 ఏళ్ల క్రితం ఇదే రోజున టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత సీఎం ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తిరుగులేని ప్రజాధరణ పొందారన్నారు. అన్యాయ పాలనకు అంతం నిమిత్తం ఈ సభ నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ చెప్పారు. అనంతరం వారు బుధవారం చంద్రబాబు సభకు హాజరయ్యే నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెచ్చెట్టి విజయలక్ష్మి, నాగిడి నాగేశ్వరరావు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఉపాధ్యాయుల మద్దతు



**- పీఆర్సీ, సిపిఎస్ పేరుతో మమ్మల్ని కూడా జగన్ మోసం చేశారు**
**- ఐక్యంగా ఉద్యమిద్దామని పిలుపు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మె 29వ రోజుకి, 24 గంటల రిలే నిరాహార దీక్షలు నాలుగోరోజు శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, పెద్దాపురం ప్రాజెక్టు కార్యదర్శి దాడిబేబి, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల పోరాటానికి మద్దతు తెలిపిన యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ తెలంగాణ కంటే అదనంగా వేతనం చెల్లిస్తానని అంగన్వాడిలని జగన్ ఎలాగైతే నమ్మించి మోసం చేశాడో, ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడా సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తానని ఓట్లు వేయించుకుని అధికారంలోకి రాగానే మాట తప్పి మాపై కూడా నిర్బంధాన్ని విధించాడని తెలిపారు. మొదటిసారి ఐఆర్ కంటే తక్కువ ఫిట్మెంట్ ఉద్యోగులకు చెల్లించి జీతాలు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలు 18 వేల కోట్లు ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించారాని విమర్శించారు. జగన్ ప్రభుత్వ నిర్బంధాన్ని అందరం కలిసి ఎదుర్కొందామని, ఐక్య పోరాటాలు నిర్వహిద్దామని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. 29వరోజు శిబిరానికి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నరాల శివ, సామర్లకోట సీఐటీయూ కార్యదర్శి సురేష్, యు కొత్తపల్లి సిఐటియు కార్యదర్శి సత్యన్నారాయణ, కళ్ళ నాగేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా కన్వీనర్ పిట్టా జానకి రామారావు తదితరులు మద్దతు తెలిపారు. 4వ రోజు 24 గంటల దీక్షలలో ఎస్తేరు రాణి, పి.నాగమణి, ఏ. అమలావాతి, రాష్ట్ర కార్యదర్శి బాలం లక్ష్మి, ఎస్.కె. ఫాతిమా, పి.మహాలక్ష్మి, కె.రజని, పి.లోవకుమారి, ఎన్. మంగాలక్ష్మి, పి.వెంకటలక్ష్మి, ఏ.వాణిదేవి, కె.బేబిరాణి పాల్గొన్నారు.

### 15వ డివిజన్‌లో 'నాదెండ్ల మనోహర్‌గారి మాట కాకినాడలో అందరి నోట'



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇన్చార్జి మరియు రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట అనే కార్యక్రమం మంగళవారం స్థానిక జగన్నాధపురం 15 డివిజన్లో ఏటిమొగ ప్రాంతంలోని ఎర్రరోడ్డు సెంటరు వద్ద రచ్చా ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంధర్భంగా జనసేన శ్రేణులు మాట్లాడుతూ జనసేన పార్టీ పి.ఏ.సి. చైర్మన్ నాదెండ్ల మనోహర్ బట్టబయలు చేస్తున్న ప్రభుత్వ అవినీతిలను తాము నాదెండ్లగారు మాట కాకినాడలో అందరినోట అనే నినాదంతో ప్రతిరోజూ చైతన్య యాత్రని చేస్తున్నామన్నారు. ఒక్కసారి అవకాశం, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని జగన్మోహన్ రెడ్డి అంటే ప్రజలందరూ తన మెరుగైన పాలనతో మెప్పిస్తాడనుకున్నారనీ కానీ ప్యాలెస్‌లో కూర్చొని కాలక్షేపం చేస్తాడనుకోలేదన్నారు. పాత సంక్షేమ పథకాలన్నీ ఆపేసి తనేదో కొత్తగా రత్నాలు అని పేరుపెట్టి ప్రజల దృష్టిని పక్కదోవ పట్టిస్తున్నాడనీ, సభలలో మంజూరు చేసిన పథకాల లబ్దిదారుల అంకెలకీ, గవర్నమెంటు చెపుతున్న అంకెలకీ బోలుడంత వ్యత్యాసం ఉందనీ, మరి దానికి సంబందించిన సొమ్ము ఏమైందో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అవినీతిని సహించలేక ప్రజలందరు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఈ వై.సి.పి. ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పడానికి అని ఎదురుచూస్తున్నారన్నారు. ఈ వై.సి.పి. ప్రభుత్వాన్ని ఇంటికి పంపవలసినదిగా ప్రజలను కోరుతూ జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి కూటమికి మద్దతు ఇవ్వవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రచ్చా ధనలక్ష్మితో బాటు అప్పలకొండ, సుబ్బలక్ష్మి, నాగమణి, ఈశ్వరి, అనసూయ, నూకమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కోలాహలంగా మోడరన్ ఇంటర్ స్పోర్ట్స్ మ్యానియా ప్రారంభం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొదించుటకు మోడరన్ ఇంటర్ స్పోర్ట్స్ మ్యానియా పేరుతో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు పేర్కొన్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పోర్ట్స్ సెలెబ్రేషన్స్ ప్రారంభించిన సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని విద్యార్థులకు హితవు పలికారు. ముందుగా ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ మరియు అధ్యాపక బృందం లాంఛనంగా క్రీడాజ్యోతిని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, ఇంటర్ అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్, మోడరన్ ఇంటర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### 'రా కదలిరా' సభకు భారీగా జనసైనికులు పాల్గొనాలి

**- ముత్తా శశిధర్ పిలుపు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ తునిలో జరగబోతున్న తెలుగుదేశం పార్టీ చేపడు తున్న రా కదలిరా సభకు కాకినాడ సిటి నుండీ భారీగా జనసైనికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా పాల్గొనే దిశలో వెళ్ళుతున్నవేళ ప్రజలకు తాము సంఘటితంగా ముందుకు వెళ్ళుతున్నామని తెలియచేసేలా కృషిచేయలన్న తమ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తిని అనుసరించి రేపు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ పరిధిలో జరగబోతున్న రా కదలిరా సభకు కాకినాడ సిటి నుండీ ఈ సభను విజయవంతం చేసేందుకు స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులకు తోడుగా పెద్ద ఎత్తున పాల్గొనవలసినదిగా ఒక ప్రకటనలో జనసేన పార్టీ నాయకులను, జనసైనికులను కోరారు.

### వాసిరెడ్డి ఆధ్వర్యంలో 28వ డివిజన్‌లో 'జనంలోకి జనసేన'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనంలోకి జనసేన కార్యక్రమం మంగళవారం 28వ డివిజన్ మార్కండేయ వీధిలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి శివ మాట్లాడుతూ వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ కోసం అన్ని వర్గాలను కలిసి జనసేనకు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలు తెలియచేయాలని, ప్రజలకు చైతన్యం కలిగించేలా కాకినాడ నగరంలో అన్ని వర్గాలను కలిసి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలు వారికి చెప్పడం జరిగిందని చెప్పారు. మంగళవారం మార్కండేయ వీధిలో గల పద్మశాలి కుటుంబ సభ్యులను కలిసి వారందరికీ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అక్రమాలను అరాచక పాలన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లకమల స్వామి, పోలిశెట్టి రామారావు, సంఘం అప్పారావు, హెూదా శివరాం, కొమ్మిరెడి చిన్ని, కోసూరి తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమాలపై నిర్బంధాలు ఆపాలి

**- అంగన్వాడీలకు మద్దతుగా జైలు బరో, ర్యాలీ**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలపై తీసుకొచ్చిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని, కార్మిక ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సీఐటీయూ అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ అధ్వర్యంలో ఆశా, మిడ్ డే మీల్, స్కూల్ శానిటేషన్ వర్కర్స్, వెలుగు యానిమేటర్లు గిరిజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మద్దతుగా జైలు బరో ర్యాలీ నిర్వహించి, పోలీస్ స్టేషన్ ముందు మంగళవారం బైఠాయించారు. పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోగా ఎస్మా ప్రయోగించడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మికులపై ఇటువంటి జివోలు ప్రయోగించిన అనేక ప్రభుత్వాలు గతంలో అధికారంలో లేకుండా పోయాయని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అర్థం కావాలని హితువు పలికారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైందన్నారు. కనీస వేతనం చట్టం ప్రకారం అంగన్వాడీలకు రూ. 26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి నిర్బంధాలు కార్మికులపై ప్రయోగించినా భయపడే పరిస్థితి లేదన్నారు. కార్మికుల పక్షాన గిరిజన సంఘాలు అన్నింటిని ఏకం చేసి మద్దతుగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.నిర్మల, జిల్లా నాయకురాలు కె.రాణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కలింకోట రమణమ్మ, కొమరం చెల్లయమ్మ, మార్త, మంగాయమ్మ ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వి. రమణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతి రాజు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి, గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎస్.విద్యాసాగర్, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, సానిటేషన్ వర్కర్స్, వెలుగు యానిమేటర్లు, కార్మికులు పాల్గొన్నారు.

### రఘురామ్‌కు కెబినెట్ హోదాపై హర్షం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డీ రఘురామ్ నాయుడు కు స్టేట్ క్యాబినెట్ హెూదా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి రాష్ట్రా ఆక్వా నాయకులు త్సవటపల్లి నాగభూషణం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రోటోకాల్-ఎ నుండి జీవో నెం.ఆర్ 45 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం రఘురామ్‌కు తగిన గుర్తింపు లభించిందని, అక్వా రంగం ఎదురుకుంటున్న పలు సమస్యలు ప్రభుత్వం దృష్టి తీసుకుని వెళ్లి పరిష్కారానికి రఘురామ్ కృషి చేసారని నాగభూషణం తెలిపారు. అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అక్వా రైతులు ఋణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘురామ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో సంక్రాంతి సంబరాలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ఎలిజిబెత్ ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తమలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించినట్టు అయితే మున్ముందు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు యాభై మంది విద్యార్థినులు పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది. అనంతరం బాగా వేసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది భూలక్ష్మి, విజయలక్ష్మి, రాము, శైలజ, సాయి చంద్రిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 175 మందిపై బైండోవర్ కేసులు

### - ఎస్సై వెలుగుల సురేష్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 175 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెలుగుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ సంక్రాంతి, రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పాత నేరస్థులపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ ముందు హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని, గ్రామంలో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ హెచ్చరించారు.

# ఏజెన్సీలో విషాదంగా మారిన విహార యాత్ర







**- కాలువలో పడి ఇరువురు దుర్మరణం**

**- రెండు మృతదేహాలు లభ్యం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఒకరోజు సరదాగా గడుపుదామని విహారయాత్రకు వచ్చిన రెండు జంటల్లో ఒక జంట ప్రమాదవశాత్తు వాగులో పడి మృత్యువాత పడడం పలువురిని కలచివేసింది. రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలోని సీతపల్లి వాగులో మంగళవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి నుండి ఇరువురు మహిళలతో సహా నలుగురు వ్యక్తులు విహార యాత్ర కోసం ఐ.పోలవరం రావడం జరిగింది. ఐ.పోలవరం వంతెన సమీపంలో వాగులో రాతిపై ఉండగా తొలుత ఒకరు ప్రమాదవశాత్తు వాగులో జారిపడగా మరొకరు పడిపోయిన వ్యక్తిని కాపాడబోయి నీటి పడిపోయినట్లు ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు. ఈసమాచారంఅందుకున్న రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వరరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో వాగులో గల్లంతు అయినవారి కోసం గాలించగా రెండు మృతదేహాలు వెలికితీసారు. రాజమండ్రికి చెందిన మహమ్మద్‌జబ్బార్,సుభర్జినిగా మృతులను గుర్తించారు. వీరు రాజమండ్రి నుండి విహార యాత్రకు వచ్చారని, మృతులు కుటుంబాలకు సమాచారం అందించా మన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించడం జరిగిందని సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. పర్యాటకులు జాగ్రత్తలు పాటించాలి..రంపచోడవరం, మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతాలకు పట్టణ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులుసరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల తరచూ ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. విహార యాత్రలకు వచ్చే యువతీ యువకులకు ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితులపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు. కొంతమంది మద్యం సేవించి వాహనాలు నడపడంతో తరచూప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే కొండవాగుల్లో లోతు తెలియకుండా స్నానాలకు దిగి మృత్యువాత పడుతున్నారు. ఐ.పోలవరంవద్ద సీతపల్లి వాగులో ఇప్పటికే చాలామంది ఈవిధంగా మృత్యువాత పడడం పలువురిని కలచివేస్తుంది. ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు తగినజాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

### మతసామరస్యాన్ని చాటి చెప్పిన రాష్ట్ర టిడిపి అంగన్వాడి నేత పోలినాటి ధర్మానంద కుమారి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరన వేంచేసి వన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా కుంభాభిషేకం కోసం కోటి మట్టి శివలింగాల తయారీ జరుగుతున్న విషయం విధితమే ఒక క్రిస్టియన్ అయినా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అంగన్వాడి విభాగం ఉపాధ్యక్షురాలు పోలినాటి ధర్మానందకుమారి మతసామ రస్యాన్ని చాటుతూ కోటిమట్టి శివలింగాల తయారీలో పాల్గొని తయారు చేసిన లింగాలను నెహ్రూ సతీమణి జ్యోతుల మణికి అందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి ఈ కోటి మట్టి శివలింగాల తయారీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి అనేక ప్రాంతాల నుంచి భక్తజనం తండోపతండాలుగా ఇర్రిపాక వస్తు న్నారు. వారికోసం జ్యోతుల నెహ్రూ మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మట్టి శివలింగాలు తయారీలో వందలాదిమంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని జ్యోతుల నెహ్రూ పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్తిబాబు, జె కొత్తూరు టిడిపి మహిళా అధ్యక్షురాలు తిప్పన సత్యవతి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుని రా కదిలి రా బహిరంగ సభకు పదివేల మంది తరలింపు

**- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీ బుధవారం తునిలో నిర్వహించ తలపెట్టిన రా కదలిరా బహిరంగ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి బస్సులు, కార్లు, ఆటోలు ద్వారా పదివేల మంది బయలుదేరి వెళ్లడం జరుగుతుందని జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద మీడియాకు వివరించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు ఆంధ్రుడా రా కదలిరా అనే నినాదంతో కాకినాడ జిల్లాలో టిడిపి జనసేన జనచైతన్య యాత్రకు ఎన్నికల రణ క్షేత్రానికి నాంది పలికి ఆంధ్ర రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఈ సభ ద్వారా జగన్ ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్రం నుంచిలో చోటు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనీష్ నెహ్రూ, దాపర్తి సీతారామయ్య, అడబాల సత్తిబాబు, జ్యోతుల సత్యమూర్తి, మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

### నాటక పరిషత్ కరపత్రం ఆవిష్కరించిన డిఎస్‌పి



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** జనవరి 24 నుండి 26 వరకు స్నేహ ఆర్ట్స్, నాటక పరిషత్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి గ్రామంలో నిర్వహించే ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల కరపత్రాన్ని పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటక రంగం అంతరించిపోతుందనే చర్చ జరుగుతున్న సందర్భంలో నాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్న స్నేహ ఆర్ట్స్ వారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ అధ్యక్షులు గొందేసి రాజా, సభ్యుడు కేదారి నాగు, వెన్న పండు, దేవాడ పాపేశ్వరరావు, మంతిన సత్తిబాబు, నూకలబంతి నానాజి, మాగాపు నాగు, తదితరులు పాల్గొన్నారు.

## సారా బట్టీలపై సెబ్ పోలీసుల దాడి

**- 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం - 20 లీ. సారాయి స్వాధీనం**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ కె.వి.స్వామి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దాపురం సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో నిర్వహిస్తున్న సారాబట్టీలపై సెబ్ ఎస్సై వై.నాగేంద్రకృష్ణ,తమ సిబ్బందితో కలిసి దాడి చేసి, రహస్యంగా నిల్వ ఉంచిన 800 లీ. బెల్లపు ఊటను ధ్వంసం చేసి 20 లీ. నాటుసారాయి స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, సెబ్ సిఐ కె.వి.స్వామి తెలిపారు. అలాగే పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో తప్పించుకుని తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా నాటు సారా అమ్మినా, తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడులలో సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వంటా వార్పు

**- 15వ రోజు కొనసాగుతున్న సమ్మె**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, వారంతపు సెలవులు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలని, ఏపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమ్మె మంగళవారంకు 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వంటా వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, శివకోటి అప్పారావు, భూపతి శ్రీను, మడికి కృష్ణ, చాపల అర్జయ్య, ముత్యాల దుర్గ, పెదారి గంగ, వర్రే భవాని, వెంకటలక్ష్మీ, సత్యవతి, వర్రే నాగదేవి, దోణం దేవ వరప్రసాద్, పలివెల అప్పారావు, వర్రే గిరిబాబు, ఈశరపు దుర్గాప్రసాద్, సింగంపల్లి సింహాచలం, మడికి మోహనరావు, దొండపాటి శేషారావు, యాసలపు శ్రీకాంత్, వర్రే రాజేష్, కె.వి.రమణ, బాసిన భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ - కమిషనర్ నాగ నరసింహారావు



**- అంబేద్కర్ బాటలో పయనిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ**

కాకినాడ, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు పిలుపునిచ్చారు. విజయవాడలో ఈనెల 18వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్ భాగీదారీ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ నాగ నరసింహారావు, ఇతర అధికారులు, ఉద్యోగులు మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో ఉన్న ఫ్లెక్సీపై ఉద్యోగులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనేక దేశాల్లో అమలు జరుగుతున్న రాజ్యాంగాలను సమీక్షించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భిన్న సంస్కృతులు, భాషలు, మతాలకు నిలయమైన భారతదేశంలో అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల సమతుల్యత సాధించగలిగామన్నారు. ఆయన వల్లే దేశంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీవర్గాలు, మహిళలు సంపూర్ణ హక్కులతో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో మనగలుగుతున్నారన్నారు. దేశం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఎల్లవేళలా స్మరించుకుంటూ ఉంటారన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చూపిన బాటలో రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకుంటామని ఉద్యోగులతో కమిషనర్ నాగ నరసింహారావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్య కుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, స్మార్ట్ సిటీ యస్ఈ ఎం.వెంకటరావు, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, ఏఈ వై.నాగేశ్వరరావు వివిధ విభాగాధిపతులు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## 41వ డివిజన్‌లో జనసేన ‘భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ’ యాత్ర



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్రా కార్యక్రమం వాశిరెడ్డి సత్యకుమార్ మరియు అగ్రహారపు సతీష్ ల ఆధ్వర్యంలో మంగళవారం 41వ డివిజన్ అయ్యర్ హెటల్ ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు భవననిర్మాణ కార్మికులని కలిసి మాట్లాడుతూ తప్పులు జరగడం మానవసహజం అనీ కానీ జరిగినది తప్పు అని నలుగురూ చెప్పాకా కూడా మూర్ఖంగా ముందుకు వెళ్ళుతున్న ఈ జగన్మోహన్ రెడ్డిని చూస్తుంటే ప్రజలందరికీ పూర్తిగా అర్థమయ్యిందనీ, ఇసుకని అడ్డం పెట్టుకుని ప్రజల నడ్డి విరుస్తూ దోచేస్తున్నారని అన్నారు. రోజూ వార్తాపత్రికలలో ఏదో ఒకచోట యేయే ప్రజాప్రతినిధి ఎంత అక్రమంగా సంపాదిస్తున్నారో వార్తలు చూస్తున్నమనీ, ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అని దెప్పిపొడిచారు. పైపెచ్చు ఇదివరకు ప్రభుత్వం పేదలకు ఉచిత ఇసుక ఇవ్వడం తప్పు అన్నట్టు చంద్రబాబు నాయుడిపై కేసు పెట్టడం జగన్ నిరంకుశ మనస్తత్వానికి పరాకాష్టగా ప్రజలు భావిస్తున్నారనీ, త్వరలో ఈ వై.సి.పి. ప్రభుత్వానికి పరాభవం తప్పదన్నారు. రాబోయే రోజులలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమికి మీయొక్క మద్దతుని ఇవ్వవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, వాసు, నగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## ‘క్లాప్’ వాహన డ్రైవర్స్ వేతనాల పెంపుదలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి


**- సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహన డ్రైవర్స్ వేతనాలు పెంపుదలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడ నగర పాలక సంస్థ క్లాప్ వాహన డ్రైవర్స్ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ మున్సిపల్ సమ్మె చర్చల సందర్భంగా క్లాప్ వాహన డ్రైవర్స్ వేతనాలపై సంక్రాంతి తరువాత కాంట్రాక్టర్స్ తో మాట్లాడతామని చెప్పడం సమంజసంగా లేదన్నారు. వారాంతపు సెలవులు గాని, క్యాజువల్ లీవులు గాని, పిఎఫ్ ఈఎస్ఐ సక్రమమైన చెల్లింపులు గానీ లేకుండా క్లాప్ డ్రైవర్స్ సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం, మున్సిపల్ ఉన్నతాధికారులు గమనించాలన్నారు. జిఓ నెం 7 ప్రకారం రూ.18,500 జీతం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. సంక్రాంతి సందర్భంగా బోనస్ ఇవ్వాలన్నారు. క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ధరలు విపరీతంగా పెరిగాయని, తమకు ఇచ్చే జీతం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. తమ సేవలను గుర్తించైనా వేతనాలు పెంచాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇస్మాయిల్, భద్ర, వీరబాబు, సతీష్, సింహాచలం, కృష్ణమూర్తి, ప్రసాద్, రాజు, అరుణ్ కుమార్, సాగర్, వీరేంద్ర, శ్రీనివాస్, సంధాని, భైరవస్వామి, సూరిబాబు, విక్టర్, విజయ్ కుమార్, కొండబాబు, రాజేష్, దుర్గా ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రావిపాటి ఆధ్వర్యంలో ‘సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం’





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకుని వారి అనుభవ వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం మంగళవారం రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెహర్ నగర్ ప్రాంతంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్‌ని వారి ఇంటికి వెళ్ళి కలుసుకుని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. ఇదివరకు పిల్లలను పెద్దవారి నీడలో ఉంచి కౌమారదశ వరకు వారి సమ్రక్షణలో పెరిగేలా జాగ్రత్తలు తీసుకునేవారనీ అందుకు కారణం ఏది మంచి ఏది చెడు అన్నది పెద్దవారి అనుభవసారంతో పిల్లలు నేర్చుకుంటూ వారి మనోవికాశం జరిగి ఉత్తమ పౌరులుగా తయారవ్వాలన్న సత్సంకల్పమన్నారు. దీని అర్థం చరిత్రని గమనిస్తే సీనియర్ సిటిజన్స్ యొక్క అనుభవం మరియు ముందుచూపుగా చెప్పుకోవాలన్నారు.

అలాంటి సీనియర్ సిటిజన్స్ మార్గదర్శకత్వం సమాజానికి ఎంతో అవసరం అని తెలియచేస్తూ రాబోయే జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో పేదలకు కల్పించవలసిన సదుపాయాలు, వసతులని వారి అనుభవంతో సూచిస్తూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కి లేఖను రాయవలసినదిగా కోరుతు పోస్టల్ కవర్లను అందచేసారు. ఈ కార్యక్రమంలో రావిపాటి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి సీతారాం, తోరం చిరంజీవి, శెట్టి జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంఘం డైరీ ఆవిష్కరణ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక ఉప ఖజానా అధికారి మహ్మద్ జహీర్ ఉద్దీన్ మరియు రాజమండ్రి నన్నయ్య విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ఎకౌంట్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సంఘం డైరీని కార్యాలయంలో ఈ రోజు పెక్షన్నర్లు సమక్షంలో ఆవిష్కరించిరి. ఈ సంధర్భంగా ఖజానాధికారి జహీర్ ఉద్దీన్ మాట్లాడుతూ జగ్గంపేట పెక్షన్నర్ల సంఘ చాలా సమర్ధవంతంగా పని చేస్తున్నదని, ఇంకా పరిష్కారం కాని సమ స్యలు ఉంచే మా దృష్టికి తీసికొని వస్తే సత్వరమే పరిష్క రిస్తా మని తెల్పిరి..అలాగే జనవరి, ఫిబ్రవరి నెలల్లో జీవన్ ప్రమాణ్ పెక్షన్నర్లు అందరు చేయించు కోవాలి తెలుపుతూ. సదరు సమాచారాన్ని ఫ్యామిలీ పెక్షన్నర్లుకు కూడా తెలియజేయ వలసిం దిగా సంఘాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పెక్షన్నర్ల సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి వెంకట శాస్త్రి, ఉపాధ్యక్షుడు తోలేటి సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వర రావు, సాంకేతిక విషయ నిపుణులు హెల్త్.వి.ఆర్ జ్యోషి, కార్య దర్శి డ్రిల్ మాష్టారు లక్ష్మీ నారాయణ, సత్య న్నారాయణ , ఉప ఖజానా కార్యాలయ సిబ్బంది వీరభద్రరావు, వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగనన్న సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర అని జగ్గంపేట సమన్వయకర్త మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జగ్గంపేట రాజశేఖరరెడ్డి గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి యువనేత తోట రాంజీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి సంబరాలు జరిపారు. ఈ సందర్భముగా రఘురామ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న నవరత్నాలు జగనన్న పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకోవడం ద్వారా ఉద్భవించినవి అన్నారు. నరసింహం మాట్లాడుతూ, పేదల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, 2024 లో మరొకసారి జగన్మోహన్ రెడ్డి గారికి మద్దతు ఇచ్చి జగ్గంపేటలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. జగ్గంపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేత అత్తులూరు సాయిబాబు, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పెద్దాడ రాజబాబు,మండల సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు, రామకుర్తి జగాలు,కాపవరపు రమణ, భూమాడ గణపతి, సప్పా రఘునాధ్,నీలపల్లి అప్పారావు అంబేద్కర్ వాది, సచివాలయ 2 కన్వీనర్ రెడ్డి భానుప్రతాప్,దత్తి శ్రీనివాసు, మేకా గంగ, యస్ ఆర్ జి గణేష్,పచ్చిపులుసు వీరబాబు,బోడా విజయకుమార్,రామవరం వైసీపీ నాయకులు రావుల రాజా, గుర్రపాలెం సర్పంచ్ చీపురుపల్లి రాఘవ, గొల్లలగుంటసర్పంచ్ వరుపుల సూరిబాబు,రాజపూడి %ఎజ్ఞ్ష% నంగన నాని,సాకా రాజ్ కుమార్ మేడిశెట్టి బాలకృష్ణ,జల్లి ప్రవీణ్, ఇసరపు సురేష్, కొల్లు సతీష్, వైభోగుల దుర్గా ప్రసాద్,గొల్లపల్లి ప్రసాద్, ముక్కా నాగు, పడాల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## "సామాజిక సమతా సంకల్పం" స్ఫూర్తి ప్రధాత డా.అంబేద్కర్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో "సామాజిక సమతా సంకల్పం" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా తొలుత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు అంబేద్కర్ సేవలను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచనపోటీలు, అంబేద్కర్ బయోగ్రఫీ పై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఎ ఎస్ లక్ష్మి, పి బ్రహ్మానందం లు న్యాయ నిర్ణే తలుగా వ్యవహరించగా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై పారిశుధ్య కార్మికుల అర్ధనగ్న నిరసన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న నిరసన తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేపడుతున్న సమ్మె 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎలిశెట్టి రామదాసులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీ ఎం జగన్ ఎన్నికలకు ముందు చేసిన అన్ని హామీలను మరచి పోయారన్నారు. సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, జీ వో ఎస్ ను రద్దు చేయాలని తదితర డిమాండ్ లు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక నాయకులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామర్లకోట మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

**– ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులతో పాటుగా అధికారులు కృషి చేయాలని సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు మంగళవారం మంగళవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సత్తిబాబు మాట్లాడుతూ మండలంలో 20 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా కేవలం 14 శాఖలు మాత్రమే సర్వసభ్య సమావేశానికి హాజరై ఆరుగురు గైర్హాజరు అయినట్లు తెలిపారు ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. అదేవిధంగా గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీలు సమావేశాలకు హాజరు కాకపోవడం పట్ల ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి జరుగుతుందని అటువంటి సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం విచారకరమన్నారు. ఎవరైతే అధికారులు హాజరు కాలేదు వారికి తక్షణం నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో డి శ్రీ లలితను ఎంపీపీ ఆదేశించారు. ఎలాగైతే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు అలాంటి అధికారులు తన మండలంలో ఉండాల్సిన అవసరం లేదని సత్తిబాబు హెచ్చరించారు .సామర్లకోట



మండలాన్ని అభివృద్ధి పనులు విషయంలో మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచేందుకు తాను కృషి చేస్తుండగా అధికారులు సమావేశాలకు గైర్రాజు కావడం సిగ్గుచేటునే అన్నారు. రాబోయే సమావేశాలకు గైర్హాజరు కాకుండా తప్పనిసరిగా హాజరయ్యే విధంగా ఎంపీడీవో చర్యలు తీసుకోవాలని కోరారు అంతకుముందు సమావేశంలో సామర్లకోట మండలం సంబంధించి హౌసింగ్ పై ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంచార్జ్ఇంజనీర్ ముస్తాక్ ఇచ్చిన సమాధానాలకు సమావేశంలో పెద్ద బ్రహ్మ ఎంపీటీసీ మలకల సూరిబాబు ప్రశ్నించారు. ఒక హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు చెక్ చేస్తున్నారని ఎలాంటి అధికారులను తమకు వద్దని పెద్ద ఎంపీటీసీ మలకల సూరిబాబు సమావేశం నిలదీశారు. హౌసింగ్ అధికారులు తమ విధులు నిర్వహించకుండా బ్యాంకు ఖాతాలో బ్యాలెన్స్ చెక్ చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఎలాంటి అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఉన్నా పెద్దాపురం నియోజకవర్గంలో ఇటువంటి హౌసింగ్ ఏఈ పోస్టులు ఇన్చార్జిలో పెట్టడం మంచిది కాదని అన్నారు. ప్రతి గ్రామంలోనూ పశువుల తొట్లు సంబంధించి మండలానికి 20 మంజూరయ్యే అని వాటిని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు . ఏపీవో ప్రభాకర్ రావు తెలిపారు అదేవిధంగా రైతులు పంటలతో పాటుగా తోటల పండించుకోవడం కూడా ప్రభుత్వం రుణాలు ఇస్తుందని తెలిపారు . వ్యవసాయ అధికారి ఐ సత్య మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారి కోరారు రైతులు ఎప్పటికి రైతులకు డబ్బులునని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు మందులు పురుగులు మందులు అందుబాటులో ఉంచామని కోరారు. ఎంపీడీవో డి శ్రీ లలిత మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని బుధవారం నుంచి జయప్రదం చేయాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెసరీస్ అసిస్టెంట్ డి మౌనిక ఆర్డబ్ల్యూసీ రూప మండల అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధుల సలహాల స్వీకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని, పెద్దాపురం ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఫారం-6కు 279 ధరఖాస్తులు, మరణించినవారు లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఫారం-7కు 120 ధరఖాస్తులు మరియు ఓటర్ల జాబితాలో మార్పులు సవరణ కొరకు ఫారం-8కు 539 ధరఖాస్తులు, వచ్చాయని తెలిపారు. గతవారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, దిద్దుబాట్లు ఫారం-9, ఫారం-10, ఫారం-11, ఫారం-11ఎ, మరియు ఫారం-11బి లకు సంబంధించిన ధరఖాస్తులు, జాబితా మరియు క్లైములు, అభ్యంతరాలు కు సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది. ఓటర్ జాబితా నందు సవరణ ప్రక్రియ సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధుల యొక్క సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ నెల 22వ తేదిన ఫైనల్ పబ్లికేషన్ ఉటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జడ్పిటిసి గవరసాన సూరిబాబు(వైకాపా), రంధి సత్యనారాయణ (టిడిపి), నీలపాల సూరిబాబు (సిపిఎం), పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఈఆర్వోలు వజ్రపు జితేంద్ర, సామర్లకోట మున్సిపల్ కమీషనర్ రామారావు, తహశీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో వి.చంద్రశేఖరం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తి

**– ఘనంగా సంబరాలు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తి కావడంతో కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరులో ఘనంగా సంబరాలు చేశారు. స్థానిక హెూంమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. హెూంమంత్రి చేతులు మీదుగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ. జగనన్న ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారంలోకి రాగానే అప్పుడు ఇచ్చిన హామీలను దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 99.9 శాతం అమలు చేయడం జరిగిందన్నారు. అలాంటి ప్రజాసేవకుడుని ప్రతి ఒక్కరు ఆదరించి వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి ని చేసేందుకు ప్రజలు ముందుడాలని కోరారు. నియోజకవర్గంలోని పశివేదలలో వైఎస్సార్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ భావన రత్నకుమారి,ముదునూరి నాగరాజు,సుంకర సత్యనారాయణ, బండి పట్టాభి రామారావు, ఉప్పులూరి సూరిబాబు, అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, చౌటుపల్లి వీరన్న, వైఎస్సార్పీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సాయం చేసే ఆలోచన జగన్‌కే సాధ్యం

**– పెంచిన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు**



**కూనవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సాయం చేసే ఆలోచన ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని ప్రతి ఒక్కరూ ఒక్క సారి ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కోరారు. మంగళవారం కూనవరం పోలీస్ గ్రౌండ్ లో నూతనంగా పెంచిన పింఛన్లు, మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానానికి చేరేలా చేసిందని, అమ్మ ఒడి, విద్య కానుక, వసతి దీవెన, విద్యా దీవెన వంటి పథకాలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. నెలకి వృద్ధులకు, వితంతువులకు రూ 3000 పింఛన్ దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పింఛన్ కావాలంటే ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడే వారని ఇప్పుడు ఇంటి వద్దకే పింఛన్ మంజూరి, లబ్ధి చేకూరుతుందని అనంత విజయభాస్కర్ వెల్లడించారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఎల్లకాలంలో కూనవరం మండలానికి వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూ 120 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసి నెత్తికి తావు లేకుండా చేసిన ఘనత జగన్ కి దక్కుతుందని అన్నారు. పోడు భూములకు పట్టాలు, నాడు నేడు తో పాఠశాల వైభవం, ప్రతి ఇంటికి నల్లా నీరు, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు ఇలా ఎన్నో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి పేద వాడిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకే సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ఈ కంపెనీ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జ విజయ, ఎంపీటీసీ కొమ్మని అనంతలక్ష్మి,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ చిచ్చడి మురళి, మేర, ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్లు డీకొండ గంగాధర్,అరవ వెంకట రామారావు,ఎంపిడిఓ ప్రేమ్ సాగర్,వైఎస్ఆర్సీపీ మండల కార్యదర్శి ఆలూరి కోటయ్య, జిల్లా కార్యదర్శి ఆవుల మరియా దాసు,ఇంటి పూర్ణయ్య,గుజ్జా బాబు,మోహనరావు,సునీత, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లమూరులో భగీదరి కార్యక్రమం

**– పాల్గొన్న వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 19న విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ నేపథ్యంలో ముందస్తుగా జన భగీదరి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంటే వీర్రాఘవరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద భగీదరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటే వీర్రాఘవరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళి అర్పించారు. ప్రజలందరూ అంబేద్కర్ బాటలో పయనిస్తామంటూ మొదటి సంతకం చేసి ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చల్లా రామాంజనేయులు, పంచాయతీ సెక్రటరీ కళ, వెల్ఫేర్ సెక్రటరీ అనిల్, డిజిటల్ అసిస్టెంట్ వెంకన్నబాబు, మహిళా పోలీసులు వెంకట లక్ష్మీ, ఏఎన్ఎం లోవమణి, మూర్తి, ఎన్.ఆర్.ఇ.జి.యస్. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, వలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు నూరు శాతం సంక్షేమ పథకాలు అమలు చేయాలి..

**– రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**

**– ప్రత్తిపాడు మండలం గిరిజన గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, పథకాలు అందిస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు గిరిజన గ్రామాల ప్రజలకు నూరు శాతం అందేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా తొలిరోజు మంగళవారం ప్రత్తిపాడు మండలంలోని మెట్టచింత, గిరిజాపురం గిరిజన గ్రామాలను సందర్శించారు. ప్రతి గిరిజన కుటుంబం దగ్గరకు ఆయన స్వయంగా వెళ్లి వాళ్ల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ గుర్తించిన ప్రధాన సమస్యలైనా కుల ధ్రువీకరణ, సధరం పత్రాల జారీలో అలసత్వం, గిరిజనులకు పక్కా ఇల్లు, సీసీ రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు, కరెంటు వంటి సమస్యలు, ఆశ వర్కర్ యొక్క సమస్య, చెక్ డ్యాం లోపం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం, నిరుద్యోగ వంటి సమస్యలను అక్కడ గిరిజనులు కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ గిరిజన గ్రామాల సమస్యలపై రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, విద్యా, ఆరోగ్యం, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ, ఉపాధి హామీ ఇతర మండల స్థాయి అధికారులతో సమస్యలపై చర్చించారు.


ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ ఆదేశాలు ప్రకారం గిరిజనులకు అందవలసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపరిష్కృత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు చేయాలేని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈసందర్భంగా తెలిపారు. వడిత్యా శంకర్ నాయక్ ఎస్టీ కమిషన్ సభ్యులు మంగళవారం రాత్రి గిరిజాపురంలోనే బస చేసి, రెండో రోజు మిగిలిన గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈ పర్యటనలో ఎస్టీ కమిషన్ సభ్యులు వెంట జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఏ. విజయశాంతి, ప్రత్తిపాడు డిప్యూటీ తహసీల్దార్ కే.పుణ్యవతి, ఎంపీడీవో కుమార్ బాబు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గిరిజన ప్రజా సంఘ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## వట్టిగడ్డ జాతీయ రహదారిపై మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వట్టి గడ్డ జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. ఎన్ హెచ్ 516ఈ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ తీయడంతో త్రాగునీటి పైప్ లైన్ దెబ్బతిని గత నాలుగు నెలలుగా గ్రామంలో త్రాగునీటిసరఫరా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ అగురి సుబ్బలక్ష్మి, ఎంపీటీసీ నిర్మలా దేవి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించారు. సుమారు అరగంట పాటు ట్రాఫిక్ నిర్బంధించారు. మహిళలఆందోళన కార్యక్రమం వద్దకు హైవే అధికారులు హుటాహుటినవచ్చి వారం రోజుల్లో పైప్లైన్ ఏర్పాటు చేస్తామని హామీని ఇచ్చారు. అలానే ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాటర్ ట్యాంక్ వాహనం ద్వారా తాగునీటి సరఫరా చేస్తామన్నారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు.

## వినూత్న రీతిలో అంగన్వాడిలు నిరసన



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండల రెవిన్యూ కార్యాలయం వద్ద గత ఇరువై తొమ్మిది రోజులుగా నిరసన తెలుపుతున్నారు .తమ న్యాయమైన కోర్కెలు తీర్చమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తమ కోర్కెలు తీర్చక పోతుందా అనే ఆశతో ఉన్నారు కాని ప్రభుత్వము అంగన్వాడి ల నిరసనను పట్టించుకోవడం లేదు. దీనితో విసుకు చెందిన వారు పి..గన్నవరం బ్రిడ్జ్ వద్ద గల వైనతేయ గోదావరి వద్దకు చేరుకుని జీవో నెంబర్ 2 రద్దు చేయాలని, ఎస్మా ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జీవో నెంబర్ 2 కాపీలను గోదావరిలో కలిపి నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి వెంకట లక్ష్మి కె. నాగలక్ష్మి, జి.అనంతలక్ష్మి దేవి, జి.రాధా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుపుల ఆధ్వర్యంలో వైకాపాలోకి వలసలు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రతిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన సుమారు 200 మంది పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు సమక్షంలో మంగళవారం లింగంపర్తి గ్రామంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో నన్ను ఇన్చార్జిగా నియమించారని, ఆయన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యుడిగా గెలిచి ఆయనకు బహుమతిగా ఇస్తానని ఆయన అన్నారు. అంతేకాకుండా నాకు కేవలం ఇన్చార్జి మాత్రమే ఇచ్చారు, సీటు కాదు అని కొందరు అంటున్న మాటలు అపోహాలని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు వైసిపి నాయకులు బెహరా దొరబాబు, పెద్దిపాలెం గ్రామ వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అస్తవ్యస్థ నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలనలో చేస్తున్న అక్రమాలు, అస్థవ్యస్థ నిర్ణయాలతో సామాన్యులే కాక మొత్తం ప్రజానీకం అంతా ఆందోళన చెందుతూ భయం భయంగా బతుకుతున్నారనీ జనసేన శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు గాంధీనగర్ ప్రాంతంలో ఒడిదల కాశీ మరియు ఆకుల శ్రీను ఆధ్వర్యంలోను, కుమ్మరిపేట ప్రాంతంలో కుమారస్వామి ఆధ్వర్యంలోను, మహలక్ష్మి నగర్ ప్రాంతంలో శివక్రిష్ణ ఆధ్వర్యంలోను మంగళవారం 'జనంలోకి జనసేన' మరియు 'పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు' అంటూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు ప్రజలకు మొదటిగా తమనాయకులు పవన్ కళ్యాణ్ తరపున సంక్రాంతి శుభాకాంక్షలను తెలియచేస్తూ స్వీట్స్ అందచేసారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలనలో చేస్తున్న అక్రమాలు, అస్థవ్యస్థ నిర్ణయాలతో సామాన్యులే కాక మొత్తం ప్రజానీకం అంతా ఆందోళన చెందుతూ భయం భయంగా బతుకుతున్నారనీ, మేలు చేయకపోయినా పరవాలేదు కీడు చేయకుండా ఉంటే అదే పదివేలు అనుకునే కాలం దాపురించిందని వాపోతునారనీ, రానున్న కాలం ప్రజల కష్టాలు తీరి ఈ ప్రజాకంటక వై.సి.పి ప్రభుత్వం పీడపోతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమికి తమ మద్దతునిచ్చి ప్రజా పాలనను తీసుకురాడానికి తోడ్పడవలసినదిగా కోరుతూ ప్రచారం సాగించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు పెన్షన్ పెంపు ఒక వరం

**– అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**



**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెన్షన్ పెంపుతో ప్రతి నిరుపేద ముఖంలో సంతోషం నింపాలని ముఖ్యమంత్రి జగన్ సామాజిక పింఛన్లు రూ. 3వేలకు పెంచడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి మండలం కరకుదురులో రూ. 2.750 నుంచి రూ. 3,000 పెంచిన నూతన ఫించన్ లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఉండ్రు చంద్రకళ సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల గుండె చప్పుడు జగన్ అన్నారు. జగన్ ను మళ్లీ సీఎంగా చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. టీడీపీ అసత్య ప్రచారాలను, హామీలను నమ్మి మోసపోవొద్దని జగన్ చేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి వెంకట రమణ, వైఎస్సార్పీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, వైస్ఎంపీపీ కరెడ్ల వెంకన్నబాబు, హితకారిణి సమాజం డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం
10 జనవరి 2024


## శానిటేషన్ వర్కర్స్‌ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలి



**- సి.ఐ.టి.యు.జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** శానిటేషన్ వర్కర్స్ ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని సి.ఐ.టి.యు. జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ, కోరారు. మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్కర్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక సంఘాలు అన్నీ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు.పోరాట స్ఫూర్తితో కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు.కార్మికుల పక్షాన సి.ఐ.టి.యు.నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు.సమావేశం నిర్వహించి కమిటీ ఎన్నుకున్నారు. ఈసమావేశంలో పాల్గొన్నా నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేశ్వరి, మండల అధ్యక్షురాలు కారం రంగమ్మ,కార్యదర్శి సోడి వరలక్ష్మీ,తదితరులు హాజరయ్యారు.

## రాజవొమ్మంగిలో అంగన్వాడీ, అనుబంధ నాయకుల అరెస్టు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ మెయిన్ రోడ్ మూడు రోడ్ల కూడలి వద్ద అంగన్వాడి హెల్పర్లు, వర్కర్లు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్డుకు ఇరువైపులా అరగంట పాటు ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. దీంతో స్థానికపోలీసులు ఆందోళన కారులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసిన ఫలించకపోవడంతో మహిళా పోలీసులు యూనియన్ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ప్రభుత్వం ఉద్యమాన్ని ఉక్కుపాదంతో ఆపాలని చూస్తే ఉద్యమం ఆగదని సిఐటియు జిల్లా నాయకులు రామరాజు, డివైఎఫ్ఐ నాయకులు శ్రీను,వెంకటలక్ష్మి, చిన్ని కుమారి లు అన్నారు.అంగన్వాడీలు అంతా వారి వెంటే ఉంటూ స్టేషన్ బయట జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీల సమ్మెకు టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మద్దతు తెలిపారు, ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి, సిఐటియు,గిరిజన సంఘం, డివైఎఫ్ఐ నాయకులు, ఎల్ సత్యవతి, నూకరత్నం,కె లక్ష్మీ, చిన్నమ్ములు, రమణి, మణ,రత్నం,రాజేశ్వరి, మంగ,రాధ,భవాని,పెద్దసంఖ్యలో అంగన్వాడీలు వున్నారు.

# సామాజిక సమత సంకల్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటు జేసి తేజ్ భరత్ పిలుపు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సామాజిక సమత సంకల్ప కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి , ఆమేరకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ నుంచి ఆడుదాం ఆంధ్ర, ఎన్నికలు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, కిసాన్, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, రీ సర్వే, రెవెన్యూ సంస్కరణలు & పునఃసమీక్ష , అంగన్‌వాడీల సమ్మె స్థితి, ఉపాధి హామీలో అమృత్ సరోవర్ ట్యాంకుల గుర్తింపు, సామాజిక సమత సంకల్ప (జన్ భగీదారి ప్రీ-లాంచ్) కార్యకలాపాలపై జిల్లా, డివిజన్, మండల, సచివాలయ స్థాయి అధికారులకు, సిబ్బంది కి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జేసీ తేజ్ భరత్ మాట్లాడుతూ, జనవరి 19 వ తేదీ విజయవాడ లో డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని 512 సచివాలయాల ముందస్తు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సచివాలయం లో డా బి ఆర్ అంబేద్కర్ ఫోటో ఏర్పాటు చేసి ఘన నివాళి అర్పించాల్సి ఉందన్నారు. సచివాలయం ఆవరణ లో ఫ్లెక్సీ ఏర్పాటు, ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు వారి పేర్లు నమోదు చేయాల్సి ఉందన్నారు. రాజ్యాంగ



నిర్మాత అంబేద్కర్ యొక్క స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్క సచివాలయంలో ఫోటోల, ఫ్లెక్సీ ఏర్పాటు చేసి సచివాలయం యొక్క వివరాలు వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా పారదర్శకత తో ఓటరు జాబితా ప్రక్రియను సజావుగా సిద్దం చెయ్యడం జరుగుతోందని తేజ్ భరత్ అన్నారు. 18 ప్లస్ యువ ఓటర్లు, దివ్యాంగ ఓటర్లు పేర్లు నమోదు పెద్ద ఎత్తున పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు. పది మంది కి పైగా 712 మంది ఓటర్లు ఉన్న 63 ఇంటి చిరునామాలో 514 మందిని గుర్తించామని, మరో 168 మంది నుంచి ఫారాలు స్వీకరించామని, 28 మందిని గుర్తించాల్సి ఉందన్నారు. జీరో జంక్ పేర్లు 14 ఓట్లు ఇంకా పరిష్కారం చెయ్యాల్సి ఉన్నాయని అన్నారు. వైయస్ఆర్ హెల్త్ కార్డ్ 86,277 మందికి గాను 4674 మందికి అందచేసామన్నారు. రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు కింద 1,04,640 మంది రైతులకు రూ. 2526 కోట్ల రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా రూ.1805 కోట్లు (71.04%) లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. కిసాన్ పాల వెల్లువ క్రెడిట్ కార్డులు 3299 మందిలో 2169 మందికి రుణాలు మంజూరు చేశారని అన్నారు. మిగిలిన వారికి బ్యాంకర్స్ రుణాలు మంజూరు చేయాలని కోరారు. రీ సర్వే లో భాగంగా 75,452 సర్వే రాళ్ళు ఏర్పాటు చేయాల్సి ఉండగా 19116 (25 .4 %) పూర్తి చేసినట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకం కింద 48 లక్షల పనిదినాలకు గానూ 43.43 లక్షలు సాధించినట్లు తెలిపారు. ఎంపీడీఓ లు మిగిలిన పని దినాలు కోసం పనులు గుర్తించి అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్వో జి. నరసింహులు, డి ఎ వో ఎస్. మాధవరావు, ఐ సి డి ఎస్ పిడి కె. విజయ కుమారి, డి ఎ హెచ్ వో ఎస్ జీ టి సత్య గోవింద్, ఎ డి సర్వే ఎమ్. జ్యోత్సుల , డి ఏల్ డివో పి. వీణా దేవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలి..




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రజా వ్యతిరేక టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని ఏలేశ్వరం తాసీల్దార్ కార్యాలయవద్ద మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టిన అల్ ఇండియా లయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఐలాజ్, నాయకులు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022" యాక్ట్ 27/23 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్) తసీల్దార్ కార్యాలయము వద్ద నిరసన ప్రదర్శనా ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలికి అంగన్వాడీ సంఘాల తో పాటు జై భీమ్ భారత్ పార్టీ మద్దతు పలికారు.ఈ సందర్భంగా ఐలాజ్ నాయకులు బుగతా శివ మాట్లాడుతూ ఈ చట్టం వల్ల సామాన్య ప్రజలు న్యాయానికి దూరం అవుతారని, రెవెన్యూ కోర్టులలో ప్రజలకు ఎంత మేరకు న్యాయం జరుగుతుందో ప్రజలకు తెలియనిది కాదానిఅన్నారు,ఈ చట్టం పెట్టుబడుదారులకు , కార్పొరేట్లకు ఉచితంగా భూమి పంపిణీ కోసం ఉద్దేశించిందని, వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ చట్టం రద్దుకై రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమిసు న్నారని, ప్రజలు కూడా ఈ చట్టం రద్దుకై స్వచ్ఛందగా మద్ధతు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలాజ్ నాయకులు బుగతా శివ, అవసరాల దేవి,జై బీమ్ భారత్ పార్టీ ఉపాధ్యక్షులు దాడిశెట్టివీరబాబు, అంగన్వాడీ నాయకులు కాకరపల్లి సునీత, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల్లో అవగాహన కల్పించండి

**- డ్రైనేజీల క్లీనింగ్ పై దృష్టి పెట్టండి**
**- కార్పొరేషన్ కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం**
**- పారిశుధ్య పనుల పర్యవేక్షణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు మంగళవారం నగరంలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో... నగరంలోని మెయిన్ రోడ్, జ్యోతుల మార్కెట్, పెద్ద మార్కెట్, చిట్టూరి వారి వీధి, ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ విధుల్లో ఉన్న పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. వ్యాపార సంస్థల నుంచి వచ్చే వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రత్యేకంగా డస్ట్ బిన్‌లో మాత్రమే వేయాలని, షాపుల వద్దకు వచ్చే హూపర్ టిప్పర్ వాహనాలకు మాత్రమే చెత్తను అందజేయాలని సూచించారు. మధ్యాహ్నం సమయాల్లో డ్రైనేజీల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమ్మె నేపద్యంలో చెత్తను డ్రైనేజీలలో రోడ్లపై వేయకుండా, ప్రజలు వ్యాపారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ కోరారు. పారిశుద్ధ్య విభాగం, ప్రజలు, వ్యాపారుల మధ్య సమన్వయం ఉన్నప్పుడే మరిన్ని మెరుగైన సేవలు అందించగలమని కమిషనర్ పేర్కొన్నారు. ఆయన వెంట ఎంహెచ్‌ఓ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## మొద్దులగూడెం గ్రామంలో నాలుగు మండలాల స్థాయి వాలీ బాల్ పోటీలు

**- యువత ఆటలు పట్ల ఆసక్తి చూపాలి**
**- సేవాభావంతో ఆటల్లో పాల్గొనాలి - జెడ్పి.టి.సి. వాళ్ళ రంగారెడ్డి**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** యువత గేమ్స్ పట్ల ఆశక్తి చూపాలని యువత వక్రమార్గాలవైపు వెళ్లకుండా ఆటలు ఆటలతో మంచి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని జడ్పి.టి.సి. వాళ్ళ రంగారెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం వరరామచంద్రాపురం మండల కేంద్రలోని మొద్దులగుడెం గ్రామంలో వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు పోటీలలో వారి,వారి నైపుణ్యతను బట్టి మన్యం క్రీడ స్ఫూర్తిని చాటాలని ఆయన సూచించారు.ఈనాలుగు మండలాల వాలీబాల్ క్రీడ పోటీలు అద్భుతంగా సాగుతున్నాయని ఆయన అన్నారు.ఈ క్రీడా పోటీలకు జెడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి,క్రీడా స్ఫూర్తిని అభినందిస్తూ 5000/-రూపాయలు ఎఫ్.బి.ఓ స్వర్గీయ బీరబోయిన సోమయ్య, 5000/-రూపాయలు కారం పోచమ్మ, రంపచోడవరం నియోజకవర్గం,టి.డి.పి. మహిళా ఉపాధ్యక్షురాలు 10,000/-రూపాయలు విరాళంగా అందించారు. ఏ.ఎస్.డి ఎస్ సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు, వాలీబాల్ క్రీడ పోటీల ముగింపు సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని (భోజన సౌకర్యం)నిర్వహిస్తారు.ఈ వాలీబాల్ టోర్నీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి 15,000/-రూపాయలు రెండవ బహుమతి 10,000/- వేల రూపాయలు అందుచేయడం జరుగుతుందని ముద్దులగూడెం గ్రామవాలీబాల్ క్రీడ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నమట్టపల్లి ఎం.పి.టి.సి. ప్రదీప్ కుమార్, టి.డి.పి.రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, ముద్దుల గూడెం గ్రామ వాలీబాల్ క్రీడ టోర్నమెంట్ నిర్వాహకులు గ్రామ పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి గ్రామంలో టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శివప్రియ నృత్య పాఠశాల (బెంగళూరు) గురువర్యులు నృత్యభూషణ, నాట్య మయూర డా. సంజయ్ శాంతారామ్ మరియు వారి శిష్య బంధం 25 మంది ఒకే వేదికపై భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలుగావించి శ్రోతలను అలరించారు. తొలుత గణేశ ప్రార్థనతో నృత్య ప్రదర్శన ప్రారంభించారు .గాత్రం, నట్టు వాంగం విద్వాన్ డాక్టర్ సంజయ్ శాంతరామ్ వయోలిన్ సనత్ కుమార్ నైబి మృదంగం ధనుష్ నట్టంపల్లి వేణువు రఘు సింహా ఈ నృత్య ప్రదర్శనకి ఇన్స్ట్రుమెంట్ సహకారం అందించారు. ఈ కార్యక్రమాన్ని అనపర్తి పొల్ట్రీస్ శ్రీ తేతల ఉపేంద్ర రెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. అనంతరం కళాకారులను జ్ఞాపిక ప్రశంసపత్రాలతో ఘనంగా సత్కరించారు. నేటితో త్యాగరాజ ఆరాధనోత్సవములు ముగింపు సభలో కార్యదర్శి కొవ్వూరి రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఈ 25వ రజితోత్సవ వార్షికోత్సవములు సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిఆర్ సుబ్రహ్మణ్యం మారేళ్ళ గంగరాజు శర్మ మేడపాటి చెల్లారెడ్డి పట్టేటి శ్రీనివాసరావు (తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజనీర్) తమలంపూడి చినఆదిరెడ్డి నల్లమిల్లి మోహన బాలకృష్ణారెడ్డి కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి సక్కు, నల్లమిల్లి వెంకట మునీశ్వర రెడ్డి మారెళ్ళ కృష్ణ ఫణీంద్ర రెడ్డి సతీష్ లింగం ఫణి కుమార్ బొచ్చు వీర వెంకటరమణ కర్రీ వెంకట రామకృష్ణారెడ్డి కర్రి చంటిబాబు నల్లమిల్లి తాతారెడ్డి శ్రీ శారద కళా సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కీర్తిశేషులు నల్లమిల్లి బుల్లి రెడ్డి జ్ఞాపకార్థం సుశీల ప్రసాదం పంపిణీ చేశారు.

## ప్రభల కమిటీతో అధికారుల సమావేశం..

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు..**
**- ప్రభలకు ఎటువంటి రాజకీయ, సినీరంగ ఫ్లెక్సీలు పెట్టకూడదు..**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** జరగబోయే సంక్రాంతి పండుగ ప్రశాంత కరమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రభల ఉత్సవ కమిటీ సహకరించాలని కొత్తపేట డిఎస్పీ కె.వి రమణ సూచించారు.స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి నేపథ్యంలో అశ్లీల నృత్యాలు, కోడిపందాలు,గుండాటలు,పేకాట వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభలకు ఎటువంటి రాజకీయ, సినీరంగ సంబంధిత వ్యక్తుల ఫోటోలతో ఫ్లెక్సీలు, బ్యానర్లు కడితే ఆ కమిటీ వారిపై కేసులు నమోదు చేస్తామని,డీఎస్పీ హెచ్చరించారు.వివాదాలకు తావులేకుండా కమిటీ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు.పారిశుద్ధ్యం ఇబ్బందులు తలెత్తకుండా పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.బాణసంచా కాల్చే ప్రదేశాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రభల ఉత్సవ కమిటీ ముందుగా చర్యలు తీసుకుని తీర్థ మహోత్సవాన్ని ఎటువంటి గొడవలు,ఆటంకాలు జరగకుండా పోలీస్ అధికారులకు సహకరించి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిఎస్పీ కోరారు.అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే కొత్తపేట అనే గుర్తుండిపోయే విధంగా కులమత రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించుకునే విధంగా అధికారులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో కొత్తపేట ఆర్డీవో ఎమ్.ముక్కంటి,ఎంపీపీ మార్గాన గంగాధర్,రావులపాలెం సీఐ రజిని కుమార్,కొత్తపేట ఎస్సై జ్వాలా సాగర్,ప్రభల ఉత్సవ కమిటీ సభ్యులు,పలు గ్రామాల పంచాయితీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసౌభాగ్యపథం అనే పధకంతో యువతకు ప్రోత్సాహం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నేటి యువత దేశానికి భవిత అనీ కానీ వీరు తగినంత మద్దతు దొరకక నిస్తేజమవుతున్నది గమనించి తమ నాయకుడు పవన్ కళ్యాణ్ యువతని ప్రోత్సహిస్తూ జనసౌభాగ్యపథం అనే పథకంతో వారికి సహాయం అందచేసి తద్వారా పదిమందికి ఉపాధి కలిగించేలా చేస్తూ ఉత్పాదకతను పెంచేలా ఆర్థిక అభివృద్ధిని చేయాలని తలుస్తున్నారనీ జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ తెలిపారు. కాకినాడ సిటిలో మంగళవారం 37వ డివిజన్ పాతబస్ స్టాండ్ ప్రాంతంలోని యువకులు జనసేన పార్టీ చేపడుతున్న ప్రచారకార్యక్రమంలో వారు మేనిఫెస్టోలో జనసౌభాగ్యపథం పథకం గురించి వివరాల కోసం వాకబు చేయడం తెలుసుకున్న జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ వారి ఆహ్వానంపై కలవడం జరిగినది.

ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ స్థానిక మత్స్యకారులమైన తాము తగిన రాబడి లేకపోవడంతో కులవృత్తిని మాని తమకు అనుభవం ఉన్న ఎలక్ట్రికల్ సర్వీసులు మరియు ఉపకరణాల వ్యాపారం చేపట్టామనీ, కానీ తగిన పెట్టుబడులు పెట్టే స్తోమత లేక, బ్యాంకులలో ఋణసదుపాయం పొందలేక నిస్సహాయ స్థితిలో ఉండగా జనసేన పార్టీ వారు ఇక్కడ ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో జనసౌభాగ్యపథం గురించి తమకి తెలిసిందనీ ఈపథకం వల్ల తమకి మంచి జరుగుతుందనీ ఇలాంటి పథకాన్ని చేపడతానంటున్న జనసేన పార్టీకి తాము ఇప్పటినుండే మద్దతు ఇస్తామనీ, అధికారం చేపట్టాకా తమకి తగువిధంగా ఈ పథకాన్ని అందచేయవలసినదిగా ముత్తా శశిధర్‌ని కోరారు. దీనిపై ముత్తా శశిధర్ స్పందిస్తూ నేటి యువత దేశానికి భవిత అనీ కానీ వీరు తగినంత మద్దతు దొరకక నిస్తేజమవుతున్నది గమనించి తమ నాయకుడు పవన్ కళ్యాణ్ యువతని ప్రోత్సహిస్తూ జనసౌభాగ్యపథం అనే పథకంతో వారికి సహాయం అందచేసి తద్వారా పదిమందికి ఉపాధి కలిగించేలా చేస్తూ ఉత్పాదకతను పెంచేలా ఆర్థిక అభివృద్ధిని చేయాలని తలుస్తున్నారనీ, తప్పకుండా ఈ యువకులకి తన ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. వీరు మరింతమందికి స్ఫూర్తి కావాలనీ, తెలియనివారికి తెలియచేయాలనీ, ఇదే విధంగా మరింతమంది ఆలోచనచేస్తే పేదరికాన్ని రూపుమాపి నవభారతాన్ని నిర్మించుకోవచ్చన్నారు. ముత్తా శశిధర్ వీరిని ప్రోత్సాహిస్తూ నేటినుండే దీనికి కావాలిసిన పేపర్ వర్క్ మొదలుపెట్టుకోవాలనీ రాబోయే ఉగాదికి తమ జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో వీరు వెంటనే పథకంలో సహాయంపొంది నూతన జీవితాన్ని ఆరంభించాలని అభిలాషని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో యువకులు పినపోతు సత్తిబాబు, బలసాడి మూర్తి, పెమ్మాడి త్రిమూర్తులు, కాలాడి నూకరాజు, దండుప్రోలు బాబీ, దండుప్రోలు రవికుమారు, ఎం.డి షేక్ ఆలీ, తాడి రఘు, పోతాబత్తుల రాంబాబు, బలసాడి సతీష్ తో పాటూ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ వేడుకల్లో ఎడ్ల పందేలు

**- కొన్నిప్రాంతాల్లో ముగ్గుల పోటీలు, వాలీబాల్**
**- మరికొన్ని ప్రాంతాల్లో కబ్బడీ, క్రికెట్ పోటీలు**
**- వరరామచంద్రాపురం గడ్డ.. కోడి...అడ్డా..?**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ వేళ ఏజెన్సీ ప్రాంతంలో,పట్టణ ప్రాంతాల్లో,సందడి,సందడిగా కొత్త కోడళ్ల,అల్లుళ్ళతో సంక్రాంతి పండుగ ఒక రేంజ్ఉంటుంది.వివిధరకాలుగా ఆటల పోటీలు నిర్వహిస్తారు. రంగ వల్లులు, ముగ్గుల పోటీలు,క్రికెట్, వాలీబాల్, ఎడ్ల పందాలు,జరగడంతో"ఊరు" "ఊరంతా" పండగ వాతావరణంఒక్కసారిగా ఊపందుకుంటుంది.కానీ వరరామచంద్రాపురం, (వి.ఆర్.పురం) దానికి బిన్నంగా కోడిపందాలు, డబ్బాట,ే ఎకాట, తిరగేత,పులి,మేక,రంగాట,ఇలా రకరకాలుగా (వరరామచంద్రాపురం) ప్రజల సొమ్ములు దోచుకునేందుకు, తెలంగాణ, రాష్ట్రం నుండి,చత్తీస్గఢ్,ఒరిస్సా, నుండి జూదగాళ్ళు ప్రత్యేకంగా వచ్చి మకాం వేసి మరీ ఉంటారు. 4 రాష్ట్రాల మందుతో పాటు విపరీతమైన సారా అమ్మకాలు, మందు విందు, కోడిపందాలు నిర్వహించే ప్రాంతంలో మినీ జాతర వాతావరణం ఉంటుంది. ఇది రహస్యం కాదండోయ్ బహిరంగమే! మినిమం అందరి అధికారులు కనుసన్నల్లోనే జరగడం విశేషం! డబ్బేవరికి చేదు చెప్పండి అందరూ లాంచవతారులే తూ...తూ...మంత్రంగాఆడావిడి.అంతే!ప్రతీ ఏడాదిఎన్నో కుటుంబాలు వీధిపాలు అవుతున్నాయి.రక్షించాల్సిన వారే చేతులెత్తేస్తే ఇంకా కాపాడేదేవరు ప్రతీ ఏడాది పదుల సంఖ్యలో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి.వీటిని కట్టడి చేసే అధికారులు నిమ్మకునీరే తనట్లు ఉండటం విశేషం. డబ్బేవరికి చేదు....!

## ప్రజాసంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తి

**- పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ కార్యక్రమం**
**- పాల్గొన్న జమ్మలమడక**



**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ :** ప్రజా సంకల్పయాత్ర పూర్తయి మంగళ వారం నాటికి ఐదేళ్లు అయిన సందర్భంగా తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, కార్పొరేషన్ డైరెక్టర్లు , పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి పాల్గొని మాట్లాడారు. గతంలో ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు అండగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్ ప్రజా సంకల్ప యాత్ర చేశారని, ఆ యాత్రలో ప్రజల బాధలను, కష్టాలను నేరుగా చూసి వారికి అన్ని విధాలుగా ఆదుకోవాలనే లక్ష్యంతో జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం పెట్టారని, జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్తు అంటున్నారని, రానున్న ఎన్నికల్లో 175 సీట్లు గెలుచుకుని మరలా జగన్ అధికారంలోకి వచ్చి పేదలకు మరెన్ని పథకాలు అమలు చేస్తారని, ఈ సందర్భంగా జమ్మలమడక అన్నారు.

## అక్రమ కలప రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**- సబ్ డిఎఫ్ఓ శ్రీరామారావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి అటవీ రేంజ్ పరిధిలోని అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ శ్రీరామారావు సిబ్బందిని ఆదేశిం చారు. స్థానిక రేంజ్ కార్యాలయం వద్ద మంగళవారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సయ్యద్ షహేన్షా అధ్యక్షతన అటవీ సిబ్బందితో నెలవారీ సమావేశంలో భాగంగా క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. కలప స్మగ్లింగ్ అరికట్టడానికి రాత్రులందు గస్తీ నిర్వహించాలన్నారు. విలువైన టేకు మారి జాతి కల్పను స్మగ్లర్ల బారి నుండి కాపాడాలన్నారు.రానున్న వేసంగి కాలంలో అటవీ ప్రాంతంలో అగ్నిజ్వాలలు ఎగిసి పడకుండా సిబ్బంది తగు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రజలకు ఈ మేరకు అవగాహన కల్పించి గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో వ్యర్థాలు, ప్లాస్టిక్లు వేయరాదని, పశువులు, మేకల కాపర్లుచుట్ట బీడీ వంటి స్మోకింగ్ చేసి అడవిలో పడేయడం నేరమని అవగాహన కల్పించాలన్నారు. రేంజ్ పరిధిలో పెంచుతున్న టేకు మొక్కలను పరిశీలించారు.ఎఫ్ ఎస్ వో మూర్తి, సుబ్బలక్ష్మి, డి వి ఎస్ ఎన్ మూర్తి, బాలాజీ, రైటర్ మధు, ఫారెస్ట్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.